కొండపిలో వైఎస్సార్ సీపీదే విజయం

● మంత్రి ఆదిమూలపు సురేష్


మర్రిపూడి-సింగరాయకొండలో పార్టీ ఆవిర్భావ దిన వేడుకలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): కొండపి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని కందుకూరు రోడ్డు సెంటర్‌లో మంగళవారం వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, షేక్ పటేల్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి రాపూరి ప్రభావతి, షేక్ సుల్తాన్, షేక్ కరీం, షేక్ సలీంబాషా, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, రావినూతల అంకయ్య, శైలజ పాల్గొన్నారు.

పొన్నలూరు: పొన్నలూరు బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, గడ్డం మాల్యాద్రి, మన్నెం రవణయ్య, గుత్తి భాస్కర్, బూచిరాజు మాల్యాద్రి, గొర్రెపాటి మహేష్, మెండా శ్రీరాములు, కొలనేని మాలకొండయ్య, వెన్నపూస శ్రీనివాసులురెడ్డి, పెరుగు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బత్తిన మదన మనోహర్ నివాళులర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, జిల్లా ప్రచార విభాగం జాయింట్ సెక్రటరీ కొండూరి ప్రశాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జడా రిచర్డ్స్, వైస్ ఎంపీపీ పులి బిక్షాలు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు దుంపా అనిల్ కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు కసుకుర్తి పున్నారావు, చెన్నారెడ్డి రామ్మూర్తి, బొట్లగుంట మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో దివంగత వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో మంత్రి ఆదిమూలపు సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. సర్పంచ్ కదిరి భాస్కర్, నాయకులు ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, అలికేపల్లి కోటేశ్వరరావు, ఇనుకొల్లు మాదిరెడ్డి, గంగిరెడ్డి రమణారెడ్డి, కాకునూరి వెంకటేశ్వర్లు, గొంటు వెంకట నర్సింహారెడ్డి, బాలసాని చిన్నా, పడిదపు వెంకటేశ్వర్లు, నరసింహారావు పాల్గొన్నారు.


పొన్నలూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


మర్రిపూడిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

టీడీపీని నమ్మితే నట్టేట మునిగినట్లే


దద్దాల సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న ఎగువపల్లి వాసులు

కనిగిరి రూరల్: టీడీపీ పార్టీని నమ్మితే నట్టేట మునిగినట్లేనని..ఆ పార్టీ నేతల మోస పూరిత మాటలు ఎవరూ నమ్మొద్దని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం సీఎస్ పురం మండలం పెదరాజు పాలెం పంచాయతీ ఎగువపల్లికి చెందిన కొందరు టీడీపీ నుంచి తిరిగి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి చెందిన మానం కొండలరావు, మానం ఆదిశేషగిరి, రామిశెట్టి హరికృష్ణ, మానం నాగార్జునలకు టీడీపీ కనిగిరి నేతలు ప్రలోభాలు పెట్టి ఆ పార్టీ కండువా వేశారన్నారు. నిజం తెలుసుకున్న కార్యకర్తలు తిరిగి వైఎస్సార్ సీపీలోకి చేరినట్లు వెల్లడించారు. రామిశెట్టి బాబు, పాకలా వెంకటేశ్వర్లు, పందిళ్ల నాగమణి, యల్లయ్య, పార్దు యాదవ్, సంగిశెట్టి వాసు, తోటా రమేష్, ఎస్కే ఖాజా తదితరులు పాల్గొన్నారు.

జనం గుండెల్లో వైఎస్సార్ సీపీ


కనిగిరిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి


వెలిగండ్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి

● పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: ప్రజా పక్షాన పోరాటానికై.. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని.. మహానేత ఆశయ సాధనే లక్ష్యంగా.. ఆవిర్భవించిన వైఎస్సార్ సీపీ జనం గుండెల్లో నాటుకుపోయిన పార్టీ అని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేసి కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలోని చెక్‌పోస్టు వద్ద, గార్లపేటరోడ్డు, చింతలపాలెం, కొత్తూరులో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు దద్దాల నారాయణ యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పార్టీ పేదల పార్టీ అని కొనియాడారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, ఎన్నికల పరిశీలకుడు చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, రామన తిరుపతిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, న్యాయవాది విద్యా యాదవ్, తమ్మినేని సుజాతరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సూరసాని మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామూరు: పేదల సంక్షేమానికే వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్ అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ ఏసురత్నం, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


పామూరులో జెండా ఎగురవేస్తున్న పార్టీ నాయకులు

హనుమంతునిపాడు: వేములపాడు సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ కన్వీనర్ గుంటక రమణారెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు సాంబిరెడ్డి, డాక్టర్ షేక్ సిలారీ బాష ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

వెలిగండ్ల: మండలంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. జేసీఎస్ చైర్మన్ పొల్లా సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ గజ్జెల వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బింగినపల్లిని పులివెందులలా అభివృద్ధి చేస్తా

● రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి సురేష్


బింగినపల్లిలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలంలోని బింగినపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని మరో పులివెందులగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. సింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. బింగినపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని గ్రామంలో రోడ్లు, డ్రైనేజీతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్‌కు జెండా, ఎజెండా లేదని 21 సీట్లకే సర్దుకున్నాడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఏం చెప్తే దానికి గంగిరెద్దులా తలూపడమే పవన్‌కళ్యాణ్ పని అని అన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

గ్రామంలో రూ.1.35 కోట్లతో నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ సెంటర్, డ్రైనేజీని మంత్రి ప్రారంభించారు. తొలుత మంత్రికి ఘన స్వాగతం పలికారు. పంచాయతీ ఆఫీసు వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బస్టాండ్ సెంటర్‌లో మంత్రిని గజమాలతో సత్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి రాపూరి ప్రభావతి, పసుపులేటి శ్రీనివాసులు, గోపిరెడ్డి, కాళహస్తి వెంకారెడ్డి, షేక్ సలీం బాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు


ఇంటింటి ప్రచారంలో చైర్మన అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందాయని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 5వ వార్డులో కౌన్సిలర్ ఎర్రబల్లి దేవరాజ్ అధ్యక్షతన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నవరత్నాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందన్నారు. వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కనమర్లపూడి లక్ష్మీ మోహన్, కౌన్సిలర్ దేవకి సత్యావతి, జి. అబ్రహం లింకన్, ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శ్రీను, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పండ్ల ఖాదర్, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పేరంటాళమ్మ తిరునాళ్ల


మాట్లాడుతున్న చింతలచెర్వు సత్యనారాయణ

పీసీపల్లి: మండలంలోని మురుగమ్మి, నేరేడుపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న అడవి పేరంటాళమ్మ తిరునాళ్ల సోమవారంతో ముగిసింది. చివరి రోజు సందర్భంగా పేరంటాళమ్మకు కుంకుమబండ్ల పూజలు మొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ , కనిగిరి ఎన్నికల పరిశీలకుడు చింతలచెర్వు సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొర్రారెడ్డి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య, శివారెడ్డి, వెంకటరెడ్డి, పోలు జయరామిరెడ్డి పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు

సింగరాయకొండ(మర్రిపూడి): వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ నగేష్‌కుమారి తెలిపారు. సింగరాయకొండ మండల ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ యన్నాబత్తిన అరుణ మాట్లాడుతూ.. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఇటీవల కాలంలో తాగునీటికి ఇబ్బంది కలగకుండా బోర్లకు మరమ్మతులు చేయించారన్నారు. ఎంపీడీఓ నగేష్‌కుమారి మాట్లాడుతూ.. గ్రామాల్లో మరమ్మతులకు గురైన బోర్ల వివరాలు తెలపాలని ఎంపీటీసీ, సర్పంచ్‌లకు సూచించారు. ఎంపీపీ కట్టా శోభారాణి, వైస్ ఎంపీపీ షేక్ షకీలా, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్, కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

'శాశ్వత భూహక్కు' సురక్షితం

జరుగుమల్లి: జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం ద్వారా భూముల వివరాలు డిజిటల్ రికార్డుల్లో నిల్వ చేయవచ్చని, తద్వారా భవిష్యత్‌లో రికార్డులు ఎవరూ తారుమారు చేయలేరని సర్వే డీటీ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. జరుగుమల్లి సచివాలయంలో మంగళవారం భూముల రీసర్వే వివరాలను రైతులకు చదివి వినిపించారు. వీఆర్‌ఓ ఎస్.లక్ష్మి, గ్రామ సర్వేయర్ వాసవి, రైతులు పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

టంగుటూరు: ప్రమాదవశాత్తూ పొగాకు బ్యారన్ దగ్ధమైన సంఘటన తూర్పునాయుడుపాలెంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కంటు రాధ తమ బ్యారన్‌లో పొగాకు క్యూరింగ్ చేస్తున్నారు. అల్లిక కర్ర మొద్దు గొట్టంపై జారి పడటంతో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పేలోగా బ్యారన్ మొత్తం కాలిపోయింది. సుమారు రూ. 3 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు.